# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



# కాంగ్రెస్ వచ్చేదా.. సచ్చేదా..



- రైతులంటే ఇంత కక్షనా..
- మూడు గంటల కరెంటు ఇస్తామంటరా..?
- ధరణి ఎత్తేసి మా నోట్లో మట్టికొడుతరా..?
- మీరొస్తే రాష్ట్రం అంధకారమే కాదు మోటర్లకు మీటర్లు కూడా వస్తయి
- మీరద్దు.. మీ పార్టీ వద్దు

'కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఎంత అహంకారం. ఎంత బలుపు. 24 గంటల ఉచిత కరెంట్‌తో సంబురంగా ఎవుసం చేసుకుంటుంటే ఎందుకని మాట్లాడుతడా..? మీ ఇంట్లకెళ్లి ఇస్తున్నవా..? మూడు గంటలే చాలని మాట్లాడుతున్నవ్. ఎట్లా చాలుతదో చెప్పాలి. ఎకురమైనా పారుతదా..? నీకు తెలివి ఉందా..? ఎన్నడన్నా ఎవుసం చేసిన మొఖమేనా..? నీది. మళ్లా 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలని అంటున్నవ్. మా రైతులు ఎవరైనా అంత పెద్ద మోటర్లు వాడుతరా..? వాడితే ఇప్పుడు పెట్టిన ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటయా..? అయినా ఆ మోటర్ పెట్టుకోవాలంటే రూ.లక్షకు మీదనే ఖర్చయితది. రూపాయి పాయిదా ఉండదు. ఇంకా ధరణిని తీసేసి బంగాళాఖాతంల ఏస్తమని కూడా అంటున్నరు. ఎందుకేస్తరు..? మీ పాలనలో భూముల సమస్యలతో నరకం చూసినం. ఒకని భూమి మరొకరికి రాసి, తాకులాటలు పెట్టింది మీ హయాంలో కాదా..? మీరేం చేసిన్రు..? రైతులు బాధతో చచ్చిపోతున్నా పట్టించుకోలె. మీరు వస్తే రాష్ట్రం అంధకారం, అడవి అడవి అయితది. అంతేకాదు మోటర్లకు మీటర్లు కూడా పెడుతరు. మీ పాలిత రాష్ట్రాల్లో పెట్టారని కేంద్రం మంత్రి నిర్మల మేడం బాజాప్తా చెప్పింది. మీరద్దు. మీ కరంటువద్దు. మీ తంటా అస్సలే వద్దని' అంటూ జిల్లా రైతులు మండిపడుతున్నారు. ఎవుసానికి ఇచ్చే ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ ఆడుతున్న డ్రామాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

– మల్లాపూర్/ ఇబ్రహీంపట్నం, నవంబర్ 22

### మోటర్లకు మీటర్లు పెట్టే పార్టీలద్దు మాకు



రాష్ట్రంలో మోటర్లకు మీటర్లు పెట్టాలని చూస్తున్న బీజేపీని, ఆర్రేడీ వారి పాలిత రాష్ట్రాల్లో మీటర్లు పెట్టిన కాంగ్రెస్‌ను తరిమికొడుతం. మా రైతుల కోసం కేసీఆర్ ఉండంగ ఎవడూ ఏం చేయలేడు. కాంగ్రెస్, బీజేపీ రెండూ రెండే. రైతు వ్యతిరేకులు. కాంగ్రెసోడు ఏండ్ల కొద్ది పాలించి మమ్ముల ముంచిండు. ఇప్పుడు ధరణిని రద్దు చేస్తామంటున్నడు. మూడు గంటల కరెంట్ అంటండు. 10 హెచ్‌పీ మోటర్ అంటండు. ఎంత బలుపు వాళ్లకు. ధరణిని రద్దు చేసి మళ్లీ కొట్లాటలు పెడు తరా..? పంచాయితీలు పెట్టుకోమంటరా..? ఏమన్నా తెలివి ఉండే మాట్లాడుతున్నరా..? ధరణి వచ్చిన తర్వాతనే భూముల రిజిస్ట్రేషన్లు మండల కేంద్రాల్లో గంటలోపు అయితున్నయి. భూములకు భద్రత ఏర్పడింది. వాళ్లు వస్తే మన భూములు మనకు కాకుండా పోతయి. రైతులు జాగ్రత్తగా ఉండాలె. ఇగ బీజేపీ రైతులకు చేసిందేమీ లేదు. సీఎం కేసీఆర్ రైతుల మోట ర్లకు మీటర్లు పెట్టనందుకే కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆపేశా మని నిర్మొహమాటంగా కేంద్రమంత్రి నిర్మల మాట్లాడడం సరి కాదు. మా రైతులంటే ఎందుకింత కక్ష. మా కోసం ఎంతకష్ట మైనా భరిస్తూ, మమ్ముల కంటికిరెప్పలా కాపాడుకుంటున్న సీఎం కేసీఆర్‌తోనే మేం ఉంటం.

– సాయిని తిరుపతి, రైతు(సారంగాపూర్)

### దళారుల రాజ్యం తెస్తరా..?



కాంగ్రెస్ వాళ్లు ధర ణిని తీసేసి బంగాళాఖా తంలో వేస్తమంటు న్నరు. అంటే మళ్లీ దళా రుల రాజ్యం తెస్తరా..? మా భూములను ఆగం చేయాలని చూస్తు న్నరు. ఒకప్పుడు భూమి పట్టా చేయిం చుకోవాలంటే చానా తిప్పలయ్యేది. దళారు లను పట్టి, వాళ్లు అడిగి నంత ఇస్తేనే పని య్యేది. ఇంకా ఏదైనా సమస్య వస్తే ఆఫీసుల చుట్టు తిరితిరిగీ వేసారేది. ధరణి వచ్చిన తర్వాతనే సమస్యలన్నీ తీరినయి. మా మండల ఆఫీసులనే రిజి స్ట్రేషన్ అయితంది. ఒక్కరికి ఒక్క పైసా ఇవ్వకుండా బాజాప్తా రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నం. ధరణి ద్వారా రైతు బంధు, రైతు బీమా నేరుగా రైతులకే సకాలంలో అందుతుంది. భూ రికా ర్డులు కూడా సేఫ్‌గా ఉన్నయి. మళ్లీ మాకు పాత కథ వద్దు. ఇప్పుడున్న వ్యవస్థే కావాలి.

– ఏలేటి చిన్నారెడ్డి, రైతు ఇబ్రహీంపట్నం

### మూలగూడా తడువదు



మాది మల్లాపూర్ మండలం రాఘవాపూర్. ఊళ్లే కొంత వ్యవ సాయ భూమి ఉంది. గతంలో కరెంట్ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. యాజ్జేసుకుంటనే దుఃఖమస్తది. కేసీఆర్ సార్ వచ్చిన తర్వాతనే మా బతుకులు బాగుపడ్డయి. ఉచిత కరెంట్‌తో మంచిగ ఎవుసం చేసుకుం టున్నం. ఇప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడు 24 గంటల కరెంట్ ఎందుకని మాట్లాడుతండు. 3 గంటలే చాలని అంటున్నడు. ఆ కరెంట్‌తో మడిలో మూల గూడా తడువది. రేవంత్‌కు ఎవుసం గురించి ఏం తెలుసు. ఎద్దు ఎరుకనా..? ఎవుసం ఎరుకనా..? మళ్లా 10హెచ్‌పీ మోటర్లు అంటున్నడట. మాకు 10 హెచ్‌పీ మోటర్ వద్దు. మూడు గంటల కరెంట్ వద్దు. రైతులను ఆదుకుంటున్న బీఆర్ఎస్ సర్కారుకే జై కొడతాం.

– బైరి రవికుమార్, యువరైతు, రాఘవపేట(మల్లాపూర్)

### ధరణి తీసేస్తే కష్టమే..



కాంగ్రెస్ పార్టీ వస్తే ధరణి తీసేస్తామనడం వల్ల ఇగ రైతులకు చావు మరణమే. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న భూముల సమస్యలు ధరణి వచ్చిన తర్వాత పోయినయి అనుకుంటున్నం. అలాంటి ధరణి పోతే రైతులకు మళ్లీ కష్టాలు తప్పవ్. కాంగ్రెస్ నాయకులు ఏం మాట్లాడుతున్నరో వారికే తెలుస్త లేదు. ఒకరేమో ధరణి తీసేస్తాం అంటరు, మరొక రేమో 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటరు. రైతులను మల్లా ఇబ్బందులు పెట్టే మాటలు మాట్లాడుతున్నారు. అందుకే ఈ సారి కూడా మళ్లా బీఆర్ఎస్ పార్టీనే అధికారం లోకి రావడం ఖాయం. రైతులందరం కారు గుర్తుకు ఓటు వేయాలని అనుకుం టున్నం. కేసీఆర్ వచ్చినంకనే ఏవుసం సజావుగా సాగుతుంది. కాంగ్రెస్‌కు ఓటు వేసి ఎందుకు కష్టాలు తెచ్చుకుంటం.

– గొల్కొండ తుక్కన్న, రైతు, మొగిలిపేట(మల్లాపూర్)

### కాంగ్రెస్‌ను తరిమికొడుతం..



నేను ఎన్నోఏండ్ల నుంచి ఎవుసం చేస్తున్న. నేనైతే ఎప్పుడూ 10 హెచ్‌పీ మోటర్ సూడలేదు. మా ఊళ్లో కూడా ఎవలూ వాడుతలేరు. ఇప్పుడు కాంగ్రెసోళ్లు 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలంటున్నరు. రైతుల్లో ఎక్కువ మంది నిరుపేదలే ఉన్నరు కాబట్టి 10 హెచ్‌పీ మోటర్లు కొనే సామర్థ్యం లేదు. ఇలాగైతే వ్యవసాయం మళ్లీ కష్టంగా మారే పరిస్థితి ఉంటది. సీఎం కేసీఆర్ లాగా వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చిన నాయకుడిని నేను ఇప్పటిదాకా చూడలే. కాంగ్రెసోళ్లను నమ్ముకుంటే నట్టేట ముంచేటట్టు న్నరు. ఇప్పుడిప్పుడే పంటలు మంచిగ పండి రైతులు ఆనందంగా ఉన్నరు. కాంగ్రెసోళ్లు కరెంట్ మూడు గంటలు చాలని ఎట్ల అంటరు...? ఎంత ధైర్యం. మమ్ముల మంచిగ బతుకనియ్యరా. మా తెరువు వస్తే తరిమితరిమి కొడుతం. జాగ్రత్త. పైసా ఖర్చు లేకుండా కరెంట్ ఇచ్చే సీఎం కేసీఆరే ఉండాలి.

– కప్పల బుచ్చన్న, రైతు, కొరండ్లపల్లె(ధర్మపురి)

### ఊ అంటే.. ట్రాన్స్‌ఫార్మర్లు కాలుతుండె..



గత కాంగ్రెస్ పాలనలో కరెంట్ సమస్యలు చెప్పరాదు. లోవోల్టేజీ ఉంటుండె. ఎప్పుడూ లోడ్ ఎక్కువై ట్రాన్స్‌ఫార్మర్లు కాలుతుండె. అధికా రుల చుట్టు రోజుల తరబడి తిరిగితే కానీ వాటిని మంచిగచేయ్యకపో తుండె. అటు కరెంట్ రాక, వచ్చినా ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యతో పొలాలన్నీ ఎండిపోతుండె. ఇలా ఎండ్లకొద్ది బాధపడ్డం. ఎవుసమే ఇడిసిపెడుదామ నుకున్నం. తెలంగాణ వచ్చిన తర్వాత నాణ్యమైన కరెంట్ అందుతుంది. కొత్తలైన్లు వచ్చినయి. ట్రాన్స్‌ఫార్మర్లు కూడా వచ్చినయి. 24 గంటల ఉచిత విద్యుత్‌తో మా జీవితాలే మారిపోనయి. ఇట్లా సంతోషంగా ఉన్న టైంలో వాడెవడో వచ్చి మీకు మూడు గంటలు ఇస్తాం. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని మాట్లాడుతు న్నడట. అది అయ్యేపనికాదు. వాళ్ల ఆటలు సాగవు. ఇప్పుడున్న కరెంట్, సర్కారే బాగుంది.

– కల్లెం పెద్ద సాయన్న, రైతు ఇబ్రహీంపట్నం

### ఆ కష్టం మళ్లీ రావద్దు..



నాడు కరెంట్ కోసం అరిగోసపడ్డం. పంట చేతికి రావాలంటే ఎన్ని కష్టాలు పడ్డామో మాకే తెలుసు. కాంగ్రెసోడు ఇచ్చిన రెండు మూడు గంటల కరెంట్ కోసం బావులకాన్నే నిద్రపో యేది. అచ్చీరాని కరెంట్‌తో పొలాలు తడిసేవేకాదు. కానీ తెలం గాణ వచ్చిన తర్వాత ఎవుసం మంచిగైంది. పుష్కలమైన కరెం ట్‌తో ఎప్పుడంటే అప్పుడు చేనుకాడికి పోయి నీళ్లు పెట్టుకుం టున్నం. రెండు పంటలు పండించుకుంటున్నం. కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్నరట. 24 గంటలు ఉండంగ.. వాళ్లిచ్చే కరెంట్ మాకెందుకు..? వాడూ వద్దు. వాని కరెంట్ వద్దు. ఇప్పుడే మంచిగుంది.

– జిల్లాల పవన్‌రెడ్డి, రైతు ఇబ్రహీంపట్నం